
www.aashwi.net / in
PRGI NO. TGMUL/26/A2874

# ఆశ్వి అప్డేట్స్

AASHWI UPDATES ENGLISH | TELUGU | HINDI DAILY

గురువారం, 04-06-2026 | రంగారెడ్డి Rangareddy | సంపుటి : 01 Volume : 01 | సంచిక :35 Issue : 35 | పేజీలు :08 pages :08 | వెల : రూ.02 price : ₹.02 | www.aashwi.net/in

## అమెరికాలో కారు ప్రమాదం !



3



8

## వెంకీ కోసం మరో స్క్రిప్ట్




## తెలంగాణలో పెట్టుబడులకు స్వాగతం

- దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్ భేటీ
- వాణిజ్య, పెట్టుబడి భాగస్వామ్యంపై చర్చలు
- పెట్టుబడిదారులకు అన్ని విధాల సహకారం అందిస్తామన్న సీఎం

**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్:**
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలో దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాలస్ షిపాకోసా మషటైల్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..



6

## కర్నాటక ఎంగా డికె శివకుమార్ ప్రమాణం

- ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్
- సిద్ధరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు
- హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్, రేవంత్ రెడ్డి

## ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం

- విదేశీయుల సహా 21 మంది మృతి
- 40 మందికి పైగా రక్షణ.. పలువురి పరిస్థితి విషమం
- మృతుల కుటుంబాలకు పరిహారం: మోడీ



6

# బడే భాయ్‌తో యుద్ధానికి సిద్ధమా?

ధాన్యం కొనుగోలుపై కేంద్రానికి సీఎం డెడ్‌లైన్
15 తర్వాత పోరాటమే
అంటున్న చోటే భాయ్
రైతుల కోసం ఢిల్లీ వరకు
వెళ్తామంటూ వార్నింగ్
కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న రేవంత్
పూర్తి ధాన్యం కొనాలంటూ డిమాండ్
రాష్ట్ర ప్రయోజనాల విషయంలో
రాజీ లేదంటున్న
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**తెలంగాణ బ్యూరో, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్**
ధాన్యం కొనుగోలు వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రభుత్వం దూకుడు పెంచుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా, ఆదిలాబాద్‌లో నిర్వహించిన సభలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. తెలంగాణలో రైతులు పండించిన వరి, మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ పంటలను కేంద్రం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 వరకు రైతులు తీసుకొచ్చే ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం కూడా పూర్తిగా తీసుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. కేంద్రం ధాన్యం కొనుగోలు విషయంలో

మిగతా 2వ పేజీలో..

## రైజింగ్ కాదు.. ఫాలింగ్ తెలంగాణ



- కాంగ్రెస్ హామీలు గాలిలో కలిశాయి
- రాష్ట్ర అభివృద్ధిని పక్కనబెట్టి కేసీఆర్‌పైనే దృష్టి
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- రైతులకు ముప్పు తెచ్చే నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

**తెలంగాణ భూమిపుత్రుల జాగీరే.. 2**

## శాస్త్రీయంగా భూముల విలువల సవరణ

- క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా కొత్త విలువల నిర్ణయం
- ఈ నెల 5 నుంచి అమలు: – రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్ :**
రాష్ట్రంలో భూముల విలువలను సవరించాలని, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్నచోట్ల క్రమబద్ధీకరించాలని

మిగతా 2వ పేజీలో..






2

## విధి నిర్వహణలో మృతి చెందిన లైన్‌మెన్ కుటుంబానికి రూ. కోటి బీమా చెక్కు



## 'కోర్' భూముల ధరలకు రెక్కలు

ఇప్పటికే రాయదుర్గం ఏరియా వేలంలో ఎకరాకు రూ.204 కోట్లు
గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం

2



## ఆన్లైన్ బెట్టింగ్ పై సుప్రీంకోర్టు కొరడా...

- జూదం మౌలిక హక్కు కాదు..
- రమ్మీ..పోకర్ యాప్ లకు నో ఎంట్రీ ..
- దేశవ్యాప్త నిషేధానికి దారి.. రాష్ట్రాలకే ఫుల్ పవర్స్..

**ఢిల్లీ, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్ :**
ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన

మిగతా 3వ పేజీలో..

## పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు

- రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష హెచ్చరిక
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**
రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో మోస్తరు నుండి

మిగతా 3వ పేజీలో..






## ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

- ఈ ఏడాది వర్షపాతం తక్కువ నమోదయ్యే అవకాశం
- ఖరీఫ్ సాగు ప్రణాళిక సమావేశంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూన్ 3 , ఆశ్వి అప్డేట్స్:**
వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా,

మిగతా 3వ పేజీలో..

## తెలంగాణ భూమిపుత్రుల జాగీరే..

- మనసుల్లో విభజన రేఖలు వద్దన్న పవన్ కల్యాణ్
- తెలంగాణలో అడుగుపెట్టనివ్వమనే వ్యాఖ్యలకే నా స్పందన
- కేటీఆర్‌తో సోదర సంబంధాలు ఉన్నాయని వెల్లడి
- రౌడీయిజానికి భయపడితే రాజకీయాలు చేయలేం
- మూడు రాజధానులు విఫలమై ఇప్పుడు మూడు జిల్లాలంటున్నారని ఎద్దేవా
- కుల, ప్రాంతీయ విద్వేష రాజకీయాలకు చరమాంకం పలకాలన్న జనసేన అధినేత

3



# తెలంగాణ భూమిపుత్రుల జాగీరే..

- పవన్ కళ్యాణ్ మాకు నేర్పాల్సిన అవసరం లేదు!
- ఈ దేశంలో ఏ నాయకుడైనా పార్టీ పెట్టవచ్చు
- జనసేన కొత్తగా పోటీ చేసేదేముంది?
- దేశభక్తి గురించి పవన్ కళ్యాణ్ నేర్పాల్సిన అవసరం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. దేశంలో ఎవరికైనా పార్టీ పెట్టే హక్కు ఉందని, ఎక్కడైనా ఎన్నికల్లో పోటీ చేసే స్వేచ్ఛ ఉందని చెప్పిన ఆయన.. ఏ ప్రాంతంలో రాజకీయాలు చేయాలనుకుంటే ఆ ప్రాంత చరిత్ర, పోరాటాలు, ప్రజల భావోద్వేగాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ గతంలో (2023) కూడా తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేశారని, ఆయనను ఎవరూ అడ్డుకోలేదని గుర్తు చేశారు. గత పన్నెండేళ్లలోనో ఆయనకు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రాజకీయ సభ నిర్వహించాల్సిన అవసరం పవన్‌కు ఏముందని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రాంతీయవాదం గురించి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'మద్రాస్ రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆమరణ దీక్ష కూడా ప్రాంతీయవాదమేనా?. తెలంగాణ ఉద్యమం కూడా ప్రజల ఆకాంక్షల కోసం జరిగిన పోరాటమే. దానిని తప్పుగా చిత్రీకరించడం సరికాదు. దేశభక్తి విషయంలో మాకు ఎవరి దగ్గరా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పరిశ్రమలు గుజరాత్‌కు వెళ్లిపోయాయి. అదే సమయంలో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి మేము మద్దతు ఇచ్చాము' అని కేటీఆర్ గుర్తు చేశారు. 'పవన్ కళ్యాణ్‌ను ఉప ముఖ్యమంత్రిగా గౌరవిస్తాం, నటుడిగా అభిమానిస్తాము. పవన్ ఇంటికి వస్తే బిర్యానీ పెట్టి మర్యాద చేస్తాం. కానీ మా సచివాలయంలో కూర్చొని తెలంగాణ గురించి తక్కువ చేసి మాట్లాడితే ఊరుకోం. పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా చేశారు. తెలంగాణకు అసలైన ఓజీ కేసీఆర్. తెలంగాణ ఒక్క ఓజీ చాలు, ఇంకొకరు అసవరం లేదు. తెలంగాణ రాష్ట్రం సులభంగా వచ్చినది కాదు. వేలాది మంది త్యాగాలు, దశాబ్దాల ఉద్యమ ఫలితంగా రాష్ట్రం ఏర్పడింది. పవన్ కళ్యాణ్ అయినా, మరెవరైనా దేశంలో ఎక్కడైనా పోటీ చేయవచ్చు. అయితే తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గౌరవించాల్సిందే. ఖచ్చితంగా తెలంగాణ భూమిపుత్రుల జాగీరే. ఈ రాష్ట్రం కోసం జరిగిన పోరాటాన్ని ఎవరూ తక్కువ చేసి చూడలేరు' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# రైజింగ్ కాదు.. ఫాలింగ్ తెలంగాణ

**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్**

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

తెలంగాణ ఉద్యమం స్వాతంత్ర్య ఉద్యమం తరహాలో సాగిన గొప్ప ప్రజా పోరాటమని కేటీఆర్ అన్నారు. 1968 నుంచి ప్రారంభమైన ఉద్యమం అనేక దశల్లో కొనసాగిందని, వేలాది మంది యువకులు తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఉద్యమాన్ని అణచివేసిందని ఆరోపించారు.

2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారని, 2004లో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుందని తెలిపారు. పదేళ్లపాటు సాగిన ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, యువకులు బలిదానాలు చేశారని, కేసీఆర్ పట్టుదల వల్లే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ సమాజం మొత్తం ఉద్యమంలో భాగస్వామ్యమైందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, వైద్య రంగంలో చేపట్టిన కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు.

తెలంగాణ సాధించిన అభివృద్ధికి సమానంగా మరో రాష్ట్రం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ లేదా బీజేపీ నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందంటూ కాంగ్రెస్ చేసిన ప్రచారం పూర్తిగా అసత్యమని అన్నారు.

అధికారం కోల్పోవడం తమకు బాధ కాదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న ఆకాంక్షలు నెరవేరకపోవడమే బాధ కలిగిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.


"రైజింగ్ తెలంగాణ" అని చెబుతున్న కాంగ్రెస్ పాలన వాస్తవానికి "ఫాలింగ్ తెలంగాణ"గా మారిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేసీఆర్ పేరునే జపిస్తున్నారని ఆరోపించారు. భూముల వేలం ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు చేస్తున్నారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

రైతుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదకర నిర్ణయాలు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రైతు డిస్కం ఏర్పాటు ఆలోచన రైతులకు నష్టదాయకమని అన్నారు. వ్యవసాయ రంగానికి ముప్పు పొంచి ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పోరాడితేనే తెలంగాణ వచ్చింది

- పవన్ వ్యాఖ్యలపై గద్దర్ తనయ వెన్నెల విమర్శలు

**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్:**



తెలంగాణ అయ్య జాగీరా..? అంటూ జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్, గద్దర్ కూతురు వెన్నెల తీవ్రంగా ఖండించారు. పవన్ కల్యాణ్ కామెంట్స్ నేపథ్యంలో వెన్నెల మాట్లాడుతూ.. పవనన్న మిమ్మల్ని ఒక నటుడిగా, గద్దరన్న అభిమానిగా తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటారు. కానీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు రు మాట్లాడిన మాటలను ఒక తెలంగాణ ఆడబిడ్డగా నేను ఖచ్చితంగా ఖండిస్తున్నానన్నారు. తెలంగాణ సినిమాల్లో నటిస్తే రాలేదు.. తెలంగాణ పొత్తులకు పోతే రాలేదు. పైసలు పంచితే రాలేదు.. లాబీలు చేస్తే రాలేదు. తెలంగాణ పోరాటం ఓ సాయుధ పోరాటం. తమ రక్తం చిందించిన గడ్డగా నిలబడ్డ తెలంగాణ బిడ్డల త్యాగాల పోరాటం. తెలంగాణ ఒక ఆత్మగౌరవ పోరాటం. ఎవరినీ ఒక్క బాధపెట్టకుండా.. హింసించకుండా తమను తాము ఆహూతి చేసుకున్న శ్రీకాంతాచారే సాక్ష్యమన్నారు. తెలంగాణ పోరాటం ఒక సాంస్కృతిక యుద్ధం. పాటలతో మాటలతో ప్రజల్లోకి వెళ్లి.. గడపగడపకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేసిన పోరాట గాథలున్న ఈ తెలంగాణ గడ్డ. మా భూములు మావి.. మా నీళ్లు మావి.. మా పాలన మాది అనే నినాదంతో ప్లలెప్లలె గడప గడప త్యాగాలు చేసి సాధించుకున్న పోరాట గడ్డ. తెలంగాణ మా అయ్యల జాగీరే, రేపు మా బిడ్డల జాగీరు కూడా అంటూ వెన్నెల వ్యాఖ్యానించారు.

# శాస్త్రీయంగా భూముల విలువల సవరణ

**మొదటిపేజీ తరువాయి**


మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు సవరించిన భూముల విలువలు ఈ నెల 5 నుంచి అమలులోకి వస్తాయని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఆర్థిక నిపుణుడు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక ప్రకారం ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రాంతాల వారీగా భూముల మార్కెట్ పరిస్థితులు, రిజిస్ట్రేషన్ల సంఖ్య, బహిరంగ మార్కెట్ ధరలు, ప్రభుత్వ విలువల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సమగ్రంగా పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా, అశాస్త్రీయ పద్ధతుల్లో 202122 సంవత్సరాల్లో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండుసార్లు భూముల ధరలను పెంచడంతోపాటు రిజిస్ట్రేషన్ చార్జీలను 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందన్నారు. శాతం గణనల ఆధారంగా, పట్టికల ప్రకారం చేపట్టడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే చాలా తక్కువగా, మరికొన్ని ప్రాంతాల్లో అధికంగా విలువల నిర్ణయం జరిగినట్లు తెలిపారు. వాస్తవ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఉండటం వల్ల భూ లావాదేవీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువల పునర్విమర్శ చేపట్టామని మంత్రి వెల్లడించారు.

గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను పరిశీలించి సవరించిన విలువలను రూపొందించి ఆమోదించాయని చెప్పారు. ప్రాంతాల అభివృద్ధి సామర్థ్యం, వృద్ధి రేటు, ఇటీవలి భూముల వేలాలు, మార్కెట్ పరిస్థితులు, డిమాండ్, కొత్త రహదారులు, వృద్ధి కారిడార్లు, ఔటర్, రీజినల్ రింగ్ రోడ్, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విలువలను నిర్ణయించినట్లు తెలిపారు. ఫ్లాట్ల విషయంలో గతంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి మార్కెట్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ అంతస్తుల వారీగా అధిక రేట్లు నిర్ణయించడం వల్ల అసమానతలు ఏర్పడ్డాయని, అలాంటి చోట్ల అన్ని అంతస్తులకు ఒకే రేటు వర్తింపజేస్తూ మార్కెట్ విలువలను హేతుబద్ధీకరించినట్లు వివరించారు. ఇప్పటికే అధిక మార్కెట్ విలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి పెంపు ప్రతిపాదించలేదన్నారు.

అలాగే ప్రాంతాల అభివృద్ధి స్థాయినిబట్టి హెచ్ఎండీఏ, క్యూర్ పరిధి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కనీస ప్రాథమిక రేట్లను కూడా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. నిర్మాణ వ్యయాలను కూడా 2021 తర్వాత సవరించలేదని, గత ఐదేళ్లలో నిర్మాణ సామగ్రి ధరలు, కార్మికుల వేతనాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో నిర్మాణ రేట్ల సవరణ అవసరమైందని పేర్కొన్నారు. అనేక మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ కావడం, గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడం వంటి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌సీసీ, నాన్‌ఆర్‌సీసీ నిర్మాణాల రేట్లను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సవరించినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వాస్తవ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సవరణలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, భూ లావాదేవీలలో పారదర్శకత పెంపునకు, ప్రభుత్వ ఆదాయ వృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని మంత్రి పొంగులేటి చెప్పారు.

# తెలంగాణలో పెట్టుబడులకు స్వాగతం

**మొదటిపేజీ తరువాయి**



ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ-దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి ముఖ్యమంత్రి వివరించారు.

భారత్ అధికారిక పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన మషటైల్ బృందానికి ముఖ్యమంత్రి ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మషటైల్ మాట్లాడుతూ తెలంగాణలో తమ ప్రతినిధి బృందానికి లభించిన ఆత్మీయ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాస్త్ర, సాంకేతిక, పెట్టుబడి సహకార రంగాల్లో తెలంగాణతో మరింత విస్తృత భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నామని మషటైల్ పేర్కొన్నారు. భారత దేశంలోని అత్యంత యువ రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణ అతి తక్కువ కాలంలోనే దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా తోడ్పడుతున్న రాష్ట్రంగా ఎదగడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రజల పట్టుదల, సృజనాత్మకత, సంకల్పమే ఈ విజయాలకు కారణమని కొనియాడారు.

భారత్-దక్షిణాఫ్రికా సంబంధాల చారిత్రక నేపథ్యాన్ని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. సాంకేతికత, ఔషధ రంగం, వ్యాక్సిన్లు, రక్షణ, అంతరిక్ష పరిశోధన, విద్య, ఆరోగ్యం, తయారీ, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, మౌలిక సదుపాయాల రంగాల్లో తెలంగాణ విశేష పురోగతి సాధించిందన్నారు.

గ్రీన్ ఎనర్జీ, సుస్థిర అభివృద్ధి రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్న మంత్రి, ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్న నేపథ్యంలో దక్షిణాఫ్రికా కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# బడే భాయ్‌తో యుద్ధానికి సిద్ధమా?

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణకు అన్యాయం చేస్తోందన్న అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వంలో వ్యక్తమవుతోంది. చత్తీస్‌గఢ్, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో సేకరించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తున్న కేంద్రం, తెలంగాణ విషయంలో మాత్రం పరిమితులు విధిస్తోందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి ధాన్యం కొనుగోళ్లు చేపడుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి. జూన్ రెండో వారంలోపు కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడిస్తున్నాయి. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విపక్షాలు రాజకీయ అంశంగా మారుస్తున్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ నేతలు నిర్వహిస్తున్న ఆందోళనలను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కృషి చేస్తుంటే కేంద్రం సహకరించడం లేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది.

ఈనెల 15 తర్వాత ఢిల్లీ కేంద్రంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ, ప్రజా ఒత్తిడి పెంచే కార్యాచరణకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. అవసరమైతే బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోసి నిరసన తెలియజేయాలనే ఆలోచన కూడా పార్టీ శ్రేణుల్లో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో కేంద్ర నాయకత్వంతో సఖ్యతగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఎదుర్కొన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్న సంకేతాలు ఇస్తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ధాన్యం కొనుగోలు అంశంపై కేంద్రం స్పందన, జూన్ 15 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కార్యాచరణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 'కోర్' భూముల ధరలకు రెక్కలు

**తెలంగాణ బ్యూరో , జూన్ 3, ఆశ్వి అప్డేట్స్:**



హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో, ముఖ్యంగా కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇటీవల రాయదుర్గం ఏరియాలో ప్రభుత్వం నిర్వహించిన వేలంలో ఎకరాకు రికార్డు స్థాయిలో రూ.204 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి భూములను సేకరించడం పెద్ద సవాలుగా మారింది. దీంతో భూసేకరణ ప్రక్రియ సజావుగా.. ఎలాంటి వివాదాలు లేకుండా సాగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రికార్డు స్థాయి పరిహారం చెల్లించాల్సి వస్తోంది. తాజాగా ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన కొందరు రైతులకు ప్రభుత్వం రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. ఎకరాకు ఏకంగా రూ.1.24 కోట్ల చొప్పున భారీ పరిహారాన్ని అందజేసింది.

**ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కోసం 15 ఎకరాల భూసేకరణ**

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ఆనుకుని, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న కొంగర కలాన్, కొంగర ఖుర్ద్ గ్రామాల్లో ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధర ఎకరాకు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు పలుకుతోంది. ఈ ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. మార్కెట్ రేట్లు భారీగా ఉండటంతో జిల్లా యంత్రాంగం రైతులతో పలుమార్లు చర్చలు జరిపింది. చివరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎకరాకు రూ.1.24 కోట్ల రికార్డు స్థాయి పరిహారాన్ని చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఎక్స్‌ప్రెస్‌వే వెళ్లే మార్గంలోని ఇతర లొకేషన్లను బట్టి రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.98 లక్షల వరకు అందజేశారు. మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఎకరాకు రూ.15 లక్షల చొప్పున చెల్లిస్తున్నారు. మరోవైపు.. రావిర్యాల్ ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ మీదుగా ఆమన్‌గల్ వరకు రెండు విడతల్లో దాదాపు రూ.4600 కోట్ల అంచనా వ్యయంతో 300 అడుగుల వెడల్పైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1500 ఎకరాల భూమి అవసరం కానుంది. ఫేజ్ 1 కింద 447 ఎకరాల భూసేకరణ ఇప్పటికే పూర్తయింది. ఫేజ్ 2 కింద మరో 558 ఎకరాల భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోంది. ఈ భారీ ఎక్స్‌ప్రెస్‌వే రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూర్, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాల గుండా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1500 ఎకరాల భూమిలో దాదాపు 300 ఎకరాలు అటవీ భూమి కాగా.. మరో 200 ఎకరాలు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఫ్యూచర్ సిటీకి రవాణా కనెక్టివిటీ మరింత అద్భుతంగా మారనుంది.

## విధి నిర్వహణలో మృతి చెందిన లైన్‌మెన్ కుటుంబానికి రూ. కోటి బీమా చెక్కు

**హైదరాబాద్, జూన్ 3, ఆశ్వి అప్డేట్స్**

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎస్పీడీసీఎల్ లైన్‌మెన్ సోన్కాంబ్లే ప్రమోద్ కుమార్ కుటుంబానికి రూ.1 కోటి విలువైన ప్రమాద బీమా చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో బుధవారం అందజేశారు.

ఎస్పీడీసీఎల్ పరిధిలో లైన్‌మెన్‌గా పని చేసిన ప్రమోద్ కుమార్ 2025 మార్చి 24న విధి నిర్వహణలో ఉండగా జరిగిన ప్రమాదంలో మరణించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎస్పీడీసీఎల్ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం, USSA2, USSA3 శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు రూ.1 కోటి వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు.

ఈ పథకం కింద మృతుడి భార్య, నామినీ అయిన సోన్కాంబ్లే స్వప్న దాఖలు చేసిన క్లెయిమ్‌ను పరిశీలించిన బ్యాంకు అధికారులు రూ.1 కోటి బీమా మొత్తాన్ని మే 30న ఆమె ఖాతాలో జమ చేశారు. అనంతరం ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమెకు బీమా చెక్కును అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం, బ్యాంకింగ్ సంస్థల నిబద్ధతకు ఈ ఘటన నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, యూనియన్ బ్యాంక్ సీఈవో అశిష్‌పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్

- విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

**తెలంగాణ బ్యూరో , జూన్ 3, ఆశ్వి అప్డేట్స్:**

రాష్ట్రంలోని ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సాధారణంగా ప్రతి ఏటా నిర్వహించే రెండు టెట్ పరీక్షలకు అదనంగా.. మరో రెండు ప్రత్యేక టెట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. పూర్తిగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసమే ప్రత్యేక టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది.గత కొంతకాలంగా ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రత్యేక టెట్ నిర్వహణకు సంబంధించి అధికారిక ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో.. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తదుపరి అవసరమైన అన్ని చర్యలనూ తక్షణమే చేపట్టాలని విద్యాశాఖ డైరెక్టర్‌కు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది



# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

**వికారాబాద్, ఆశ్వి అప్డేట్స్**

ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ సేవలను అందించడమే ప్రధాన లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ఈరోజు తాండూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత మరియు సిబ్బంది విధి నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, హిస్టరీ షీట్లు, ఆర్డర్ బుక్, బీట్ బుక్స్, వారెంట్ల అమలు స్థితిగతులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తుల రికార్డులు , కేసు ప్రాపర్టీల భద్రత వంటి పలు కీలక అంశాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు మరియు పోలీసులకుప్రజలకు మధ్య ఎలాంటి అంతరాలు లేకుండా నిరంతరం అందుబాటులో ఉండే విధంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో ఎలాంటి రికార్డులను పెండింగ్‌లో పెట్టకూడదని, ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లల రక్షణ మరియు వారిపై జరిగే నేరాల కేసుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉంటూ, ప్రత్యేక నిఘా ఉంచాలని, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాస్త్ర సాంకేతికతను జోడించి రాత్రి వేళల్లో గస్తీ నిరంతరం కొనసాగించాలని, పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

రాబోయే ప్రతిష్టాత్మక బోనాలు మరియు మొహర్రం పండుగలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శాంతిభద్రతల పరిరక్షణపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. పట్టణంలోని సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాల నిఘాను మరింత బలోపేతం చేయాలని, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని సిబ్బందికి తెలియజేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ , ఎస్ఐ లు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# వరి కొయ్యల దహనం: రైతుకు భారీ నష్టం

**ఆశ్వి అప్డేట్స్ కొండపాక:**



పక్క పొలం వారు నిర్లక్ష్యంగా వరి కొయ్యలను తగులబెట్టడంతో కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు కూరెళ్ల గోవర్ధన్ రెడ్డి తోట మంటల్లో చిక్కుకుంది. తోటలోని పనివాళ్లు సమయానికి స్పందించి మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది.అయినప్పటికీ, ఈ ప్రమాదంలో నాలుగేళ్ల నాటి 10 పామ్ ఆయిల్ మొక్కలు, మూడేళ్ల వయసు గల 20కి పైగా ఇంపోర్టెడ్ కొబ్బరి చెట్లు, డ్రిప్ లైన్ పూర్తిగా కాలి బూడిదయ్యాయి. తన నెల రోజుల విజ్ఞప్తిని ఖాతరు చేయకుండా నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు డిమాండ్ చేస్తున్నారు.

# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి..

- **షాద్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన..**
- **ఆచూకీ తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సంప్రదించండి..**


**అశ్వి అప్డేట్స్ :**

రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన షాద్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది.. షాద్ నగర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న చిచ్చా వెంచర్ వద్ద సుమారు 8:45 నిమిషాల సమయంలో కాచిగూడ నుండి కర్నూల్ ప్యాసింజర్ రైలు ఢీకొనడంతో తల మొండెం వేరుగా పడి మృతి చెందడం జరిగింది. మృతిడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. లోకో పైలట్ రమేష్ బాబు అందించిన సమాచారం మేరకు రైల్వే పోలీస్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి యొక్క వయసు సుమారు 5055 సంవత్సరాలు ఉంటాయని మృతుడు తెల్లని రంగు షర్టు, నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడు.మృతుడి యొక్క వివరాలు తెలిస్తే 984809042426 ఈ క్రింది నెంబర్ కు లేదా షాద్ నగర్ రైల్వే స్టేషన్ ను సంప్రదించాలని కోరారు..

# వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లో ఏసీపీ భుజంగ రావు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు

**ఆశ్వి అప్డేట్స్ హైదరాబాద్ :-**

వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లో నివాసం ఉంటున్న ఏసీపీ భుజంగ రావు ఇంట్లో ఉదయం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైన నేపథ్యంలో ఏకకాలంలో పలు చోట్ల ఏసీబీ బృందాలు దాడులు చేపట్టాయి. ప్రశాంత్ నగర్‌లోని ఏసీపీ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన ఇతర ప్రాంతాల్లో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయి. సోదాల్లో కీలక పత్రాలు, నగదు, బంగారం, స్థిరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు సోదాలు ముగిసిన అనంతరం వెల్లడించనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.





# నకిలీ పోలీసుల ముఠా గుట్టురట్టు

- **వ్యాపారులను టార్గెట్‌గా చేసుకుని హైటెక్ దోపిడీలు.. నలుగురు అరెస్ట్**
- **హరియాణా సస్పెండెడ్ కానిస్టేబుల్ శిక్షణతో నేరాలకు పాల్పడిన ముఠా**
- **ఖాకీ యూనిఫాంలు, ఫేక్ ఐడీలు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్ స్వాధీనం**
- **కిడ్నాప్ చేసి రూ.5.26 లక్షలు దోచుకున్న నిందితులు**
- **ట్రాఫిక్ చలాన్లు, సీసీటీవీ ఫుటేజీలు, ఫేషియల్ రికగ్నిషన్‌తో ఛేదించిన పోలీసులు**
- **పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలింపు**






**ఆశ్వి అప్డేట్స్ జీడిమెట్ల, జూన్ 3 :**

పోలీసుల వేషధారణలో తిరుగుతూ వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కిడ్నాప్‌లు, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నకిలీ పోలీసుల ముఠాను జగద్గిరిగుట్ట పోలీసులు, కూకట్పల్లి సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్టు చేశారు. ముఠాకు చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి తుపాకులు, ఖాకీ యూనిఫాంలు, ఫేక్ ఐడీ కార్డులు, హ్యాండ్‌కఫ్స్, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

**జైలు పరిచయం.. నేరాలకు పునాది**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రౌడీషీటర్ నాగరాజు రఘువర్మ అలియాస్ కార్తికేయ (ఏ1), హరియాణాకు చెందిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్ తదితరులు గతంలో జైలులో పరిచయం అయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత నాగరాజు మాస్టర్‌మైండ్‌గా, సునీల్ కుమార్ పోలీసు విధానాలపై అవగాహనతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఫేక్ పోలీసు గుర్తింపు కార్డులు, ర్యాంక్ బ్యాడ్జీలు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్ సమకూర్చుకుని తమ వాహనాల్లోనే ఒక నకిలీ పోలీసు వ్యవస్థను సృష్టించారు.

**వ్యాపారిని కిడ్నాప్ చేసి రూ.5.26 లక్షల దోపిడీ**

కూకట్పల్లిలోని జయనగర్‌కు చెందిన వ్యాపారి కావూరి పూర్ణచంద్రరావును లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠా, మే 18, 2026న జగద్గిరిగుట్ట శోభోదయ కాలనీ సమీపంలో అతడిని అడ్డగించింది. తాము హరియాణా పోలీసులమని, అతనిపై క్రిమినల్ కేసు నమోదైందంటూ బెదిరించారు. నమ్మకం కలిగించేందుకు వీడియో కాల్ ద్వారా మరో వ్యక్తిని ఉన్నతాధికారిగా పరిచయం చేశారు. అనంతరం బాధితుడిని బలవంతంగా కారులో ఎక్కించుకుని సూర్యాపేట వైపు తీసుకెళ్లారు. మార్గమధ్యలో బెదిరింపులకు గురిచేస్తూ ఏటీఎంల ద్వారా నగదు డ్రా చేయించడంతో పాటు ఫోన్‌పే, ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీల ద్వారా మొత్తం రూ.5.26 లక్షలు దోచుకున్నారు. అనంతరం అతడిపై దాడి చేసి మొబైల్ సిమ్ కార్డు లాక్కొని, ఒక సాధారణ ఫోన్ ఇచ్చి నిర్మానుష్య ప్రాంతంలో వదిలేసి పరారయ్యారు.

**టెక్నాలజీతో ఛేదించిన పోలీసులు**

బాధితుడి ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు, కూకట్పల్లి సీసీఎస్ బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. సీసీటీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ చలాన్లు, మొబైల్ డేటా విశ్లేషణ, ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ (యాంబిస్ యాప్) సహాయంతో నిందితుల కదలికలను గుర్తించారు. పక్కా ఆధారాలతో ముఠా సూత్రధారి నాగరాజు రఘువర్మతో పాటు యశ్వంత్ సింగ్, సత్యభాన్ సింగ్, నాగేంద్ర వర్మలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి ఖాకీ యూనిఫాంలు, నకిలీ ఐడీ కార్డులు, తుపాకులు, హ్యాండ్‌కఫ్స్, మొబైల్ ఫోన్లు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముఠాకు శిక్షణ ఇచ్చిన సస్పెండెడ్ కానిస్టేబుల్ సునీల్ కుమార్, మరో సభ్యుడు ప్రదీప్ కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**నేర చరిత్ర కలిగిన ముఠా**

ముఠా ప్రధాన సూత్రధారి నాగరాజు రఘువర్మపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో కలిపి 12 కేసులు నమోదై ఉన్నాయని డీసీపీ తెలిపారు. గతంలో మాదాపూర్, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై రెండుసార్లు పీడీ యాక్ట్ నమోదైంది. పోదూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా కూడా గుర్తింపు పొందాడు. అరెస్టైన మరో నిందితుడు యశ్వంత్ సింగ్ గతంలో చోరీ కేసులో నిందితుడిగా ఉండగా, పరారీలో ఉన్న ప్రదీప్ కుమార్ మిశ్రాపై తెలంగాణలోనే 14 ఆస్తి నేర కేసులు ఉన్నాయి. సత్యభాన్ సింగ్‌పై దుండిగల్, ఆర్సీపురం పోలీస్ స్టేషన్లలో దోపిడీ కేసులు నమోదు కాగా, నాగేంద్ర వర్మపై అబిడ్స్, చిలకలగూడ, సైదాబాద్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఐదు కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ**

పోలీసుల పేరుతో ఎవరైనా వచ్చి విచారణ పేరుతో తీసుకెళ్లాలని ప్రయత్నించినా, డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా డయల్ 100ను సంప్రదించాలని డీసీపీ కోటిరెడ్డి ప్రజలకు సూచించారు. పోలీసుల వేషధారణలో నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దర్యాప్తు బృందానికి డీసీపీ అభినందనలు..**

ఇక కేసు ఛేదనలో సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అధికారులు కుత్బుల్లాపూర్ ఎ సి పి బాలగంగి రెడ్డి, నాగేశ్వర్ రావు (క్రైమ్స్ ఏసీపీ), పి. నరేంద్ర రెడ్డి (జగద్గిరిగుట్ట డీఐ), కె. రవికుమార్ (సీసీఎస్ ఇన్స్పెక్టర్), కానిస్టేబుళ్లు పురాన్ దాసు, నరేష్, నరేష్ గౌడ్, సుమ, కూకట్పల్లి సీసీఎస్ టీమ్ ఎస్ ఐ నరసింహ, ఎలియాజర్, అర్జున్ కుమార్, అంజి, అస్గర్, చందర్ లను డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వారికి రివార్డ్ అందేవిధంగా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.




# జాతీయ జెండాకు అవమానమా..?

- **కాంగ్రెస్ కార్యాలయంలో నిబంధనల ఉల్లంఘన.**
- **జాతీయ జెండా నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ కార్యాలయంలో పతాకావిష్కరణ.**

**ఆశ్వి అప్డేట్స్ జోగులాంబ :**

గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలో నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుర్తు ఉన్న జెండా స్థంభానికే జాతీయ జెండాను ఎగురవేయడం చర్చనీయాంశంగా మారింది. జాతీయ పతాక గౌరవానికి సంబంధించిన నిబంధనల ప్రకారం జాతీయ జెండాను రాజకీయ పార్టీ గుర్తులు లేదా జెండాలకు సంబంధించిన స్థంభాలపై ఎగురవేయరాదని వున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా ను పార్టీ గుర్తు వున్నా పోల్ పై ఎగురవేశారు. అంతేకాకుండా జాతీయ జెండాను సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మాత్రమే ఎగురవేయాలనే నిబంధన ఉండగా, కాంగ్రెస్ కార్యాలయంలో ఎగురవేసిన జాతీయ జెండాను సాయంత్రం తొలగించకుండా బుధవారం రోజు ఉదయం వరకు తొలగించకుండా అలానే ఉంచడం పై విమర్శలకు గురవుతుంది. జాతీయ పతాకానికి సంబంధించిన నియమ నిబంధనలను పాటించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులపై సమానంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి చర్యలపై సంబంధిత అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటన ప్రస్తుతం జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# చిన్న శంకరంపేటలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు...

- **కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు**
- **ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**

**చిన్న శంకరం పేట జూన్ 3**
**ఆశ్వి అప్డేట్స్...**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు, తొలి దశ ఉద్యమకారుడు సంఘప్ప, మలిదశ ఉద్యమకారుడు దర్జీ శివకుమార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు, అదే విధంగా ముందు ముందు ఆయన మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో హరీష్ రావు పాత్ర చాలా కీలకమైనదని వారు అన్నారు,, తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం హరీష్ రావు మంచి ఉన్నతమైన పదవిలో ఉండడం రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు దూసుకుపోయే విధంగా ముందుండాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, సర్పంచ్ నరేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్వి జిల్లా నాయకులు నాగరాజు, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, యాదగిరి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏమ చంద్రం, సుధాకర్ నాయక్, దయానంద్ యాదవ్, శ్రీనివాస్, రమావత్ రమేష్ నాయక్, నవీన్ కుమార్, తిగుల్లస్వామి, యాదగిరి, వేణు గౌడ్, పాల్గొన్నారు.



# రూ. 79 లక్షల విలువైన 158 కిలోల ఎండు గంజాయి స్వాధీనం – ఒక నిందితుడి అరెస్ట్

**ఆశ్వి అప్డేట్స్ తెలంగాణ క్రైమ్ బ్యూరో:**

హైదరాబాద్ సిటీ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్ టీమ్), ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి జరిపిన సంయుక్త దాడిలో, నిషేధిత మత్తుపదార్థమైన ఎండు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న ఒక నిందితుడిని నేచర్ క్యూర్ హాస్పిటల్ పక్క సందు, ఎస్.ఆర్. నగర్,వద్ద అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడి దగ్గర నుండి

1. ఎండు గంజాయి: 158 కిలోలు
2. కారు: చేవ్రొలెట్ సెయిల్ (Chevrolet Sail) - నంబర్: KL64A6092
3. మొబైల్ ఫోన్లు: 3 స్మార్ట్‌ఫోన్లు

(స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 79,00,000/)



నిందితుడైన పనగూడు శివకృష్ణ ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మొతుగూడెం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేండ్రం జిల్లాలో నివసిస్తున్నాడు. ఇతను 2009లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF)లో కానిస్టేబుల్‌గా చేరాడు. ఆ తర్వాత డెప్యుటేషన్‌పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF)లో పనిచేశాడు.

వివిధ రాష్ట్రాల్లో గంజాయికి ఉన్న భారీ డిమాండ్‌ను గమనించిన నిందితుడు, తనకున్న ఆర్థిక అప్పుల నుండి బయటపడటానికి కమిషన్ ప్రాతిపదికన గంజాయి అక్రమ రవాణా వ్యాపారంలోకి దిగాడు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక సాగుదారుడి నుండి భారీ మొత్తంలో గంజాయిని సేకరించి, దానిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లోని అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్లకు సరఫరా చేసేవాడు. ఈ అక్రమ రవాణా సమయంలో నిందితుడు తన సి.ఐ.ఎస్.ఎఫ్ (CISF) కానిస్టేబుల్ అధికారిక హోదాను దుర్వినియోగం చేశాడు. పోలీస్ చెక్‌పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేసినప్పుడల్లా, తన CISF గుర్తింపు కార్డును (ID Card) చూపించి తనిఖీల నుండి తప్పించుకుంటూ పోలీసుల కళ్లు కప్పేవాడు. గతంలో 2025 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డిపిఎస్ (NDPS) యాక్ట్ కింద నమోదైన కేసులో ఇతను అరెస్ట్ అయ్యాడు. ఆ సమయంలో ఖమ్మం జైలులో శిక్ష అనుభవించడమే కాకుండా, విధి నిర్వహణ నుండి సస్పెండ్ చేయబడ్డాడు. అయినప్పటికీ, జైలు నుండి విడుదలైన తర్వాత కూడా తన ప్రవర్తన మార్చుకోకుండా, నిరంతరాయంగా అంతర్రాష్ట్ర ముఠాలకు గంజాయిని సరఫరా చేస్తూ ఈ అక్రమ రవాణా కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు.

మత్తుపదార్థాలు సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించాయని, ఇవి యువత కెరీర్‌ను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో లేదా వ్యసనాలకు బానిసలై యువత డ్రగ్స్ ఉచ్చులో పడకూడదని పోలీసులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల ఉద్యోగాలు కోల్పోవడం, మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా క్రిమినల్ రికార్డుల వల్ల భవిష్యత్తు పూర్తిగా అంధకారమవుతుందని పేర్కొన్నారు.

నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తమ పరిసరాల్లో మత్తుపదార్థాల విక్రయాలు లేదా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహిత నగరంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చ. యదేందర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ డి. రవిరాజ్ మరియు వారి సిబ్బంది, ఎస్.ఆర్. నగర్ పోలీసులతో కలిసి ఈ దాడిని నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి: మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు

- **ముఖ్యమంత్రి సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ఆశ్వి అప్డేట్స్ పొలిటికల్ బ్యూరో**



మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న జడ్చర్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. జడ్చర్ల గంగాపూర్ మధ్యలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సభా ఏర్పాట్లలో భాగంగా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి సభకు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని, గ్రామ స్థాయిలోనూ సమన్వయం పెంచి సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలకు ఉపయోగపడే పథకాలు అమలు అవుతున్నాయని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడి పైన ఉందని ఆయన అన్నారు. గత పది యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులను విస్మరించిందని ఆయన ఆరోపించారు. మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నారని ఇప్పుడు వారి ఆశీస్సులతో మన ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేసుకుని మన ఉమ్మడి జిల్లాలో సాగు, తాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకుందామని ఆయన చెప్పారు. ఈ నెల 5 వ తేదీన జడ్చర్ల లో జరగనున్న, ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడానికి ప్రతి గ్రామం నుంచి, మండలం నుంచి కార్యకర్తలను తీసుకొని రావాలని, ప్రతి మండలం నుంచి కనీసం 5 నుంచి 6 వేల మంది కార్యకర్తలు ముఖ్యమంత్రి సభకు రావాలని మొత్తం మీద మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి 15 నుంచి 18 వేల మంది కార్యకర్తలు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు ఆలస్యం వలన ధాన్యం నిల్వ

**గజ్వేల్ జున్ 03 ( ఆశ్వి అప్డేట్స్)**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో లారీలు, కొరత కారణంగా దృష్టిలో పెట్టుకున్న కాంగ్రెస్ గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గజ్వేల్ రామచంద్రారెడ్డి ఐకెపి

ఏపిఎం జిపి ఇంచార్జ్ వారితో మాట్లాడి బుధవారం అహ్మదిపుర్ గ్రామంలో మార్కెట్ గోదాం లో ధాన్యం నిల్వ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వానాకాలం కంటే అధిక విస్తీర్ణంలో వరి సాగైందిషధాన్యం సేకరణ లక్ష్యంలో 20 శాతం లోపు కూడా పూర్తికాక ముందే మిల్లర్ల వద్ద ధాన్యం దిగుమతికి సమస్యలు ఉత్పన్నం కావడం.. దీంతో మిల్లుల వద్ద దిగుమతి సరిపడా నిల్వలకు గోదాముల వసతి లేక లారీల దిగుమతిలో జాప్యం జరుగుతోంది గోదాముల్లో ధాన్యం నిల్వ చేయడం ద్వారానే కల్లాల్లో ధాన్యం వెంటనే ఎగుమతులు చేసి, కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది తెలిపారు ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బాల్ రాజు గౌడ్ ఆకుల ప్రభాకర్ బోయిని రామచంద్రం, వెంకట్, వార్డ్ నెంబర్ ఆర్మల రామచంద్రం వెంకట్ రెడ్డి,నరేష్,కమ్మరి సత్తి, పద్మా రెడ్డి, వెంకట చారి , మధు అహ్మదిపుర్,జిపివో నర్సింలు ఏపీఎం కిషన్ ఐకెపి,వేములవాడ రవీందర్ చారి, కర్ణాకర్, రాజు, పాల మంజుల, అరుణ ప్రియాంక స్వప్న, గ్రామ రైతులు పాల్గొన్నారు





# మీ సేవలు మరువలేనివి

- **సర్పంచ్ లింగాల, మౌనిక ముత్యం**
- **బదిలీపై వెళ్తున్న కార్యదర్శి సన్మానం**

**జగదేవపూర్, ఆశ్వి అప్డేట్స్**

మీరు గ్రామానికి చేసిన సేవలు మరవలేమని మీరు చేసిన సేవలు ఎల్లవేళలా గుర్తు ఉంటాయని మాందాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల మౌనిక ,ముత్యం అన్నారు. వారు మాట్లాడుతూ గ్రామాన్ని గత ఆరు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని వారు బదిలీ కావడం బాధాకరం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని అంతేకాకుండా వారు ఏ గ్రామంలో అయినా విధులు నిర్వహించిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వారికి వారి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. వారితోపాటు ఉప సర్పంచ్ నర్ర రాములు ,వార్డు సభ్యులు నర్ర నవీన్ ,సురేష్ ,హేమలత ,మహేందర్ ,లింగాల గణేష్ ,పార్వతి ,సత్తయ్య ,కనకమ్మ ,ఈదయ్య ,గ్రామ ప్రజలు గువ్వ ప్రభు, అనిల్ ,జోగయ్య ,రవి, సాయిలు ,వినోద్ , శ్రీకాంత్ , ప్రశాంత్,తదితరులు ఉన్నారు



# మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

- **ఆలేటి సంతోష్ రెడ్డి**

**జగదేవపూర్, ఆశ్వి అప్డేట్స్**

జగదేవపూర్ మండలానికి చెందిన బి ఆర్ ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకుడు ఆలేటి సంతోష్ రెడ్డి బుధవారం రోజున మాజీ మంత్రి హరీష్ రావు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని . ఆయన మాట్లాడుతూ హరీష్ రావు ప్రజా నాయకుడని అలుపెరుగని శ్రామికుడని రంతరం ప్రజల పక్షాన నిలబడే నాయకుడని ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని వేడుకోవడం జరిగిందని అన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా మాజీ మంత్రి హరీశ్ రావు పుట్టినరోజు వేడుకలు

**గజ్వేల్ జున్ 03, (ఆశ్వి అప్డేట్స్)**



మానవతాశిఖరం మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఇటీవలి కాలంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఇతర మిత్రుల సహకారంతో ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ ల సమక్షంలో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఇటీవల కోమటిబండ పార్టీ అధ్యక్షుడు శేకు భాస్కర్ గజ్వేల్ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి సతీమణి శేకు కవిత, ఇరువురు కుమారుల పేరు మీద, జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రికింది సుమన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి భార్య నవ్య, కుమార్తె పేరుమీద, ములుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొడ్డు ప్రవీణ్ కిడ్నీ వ్యాధితో గత వారం మృతి చెందగా వారి భార్య రాధ మరియు కుమార్తె పేరుమీద మరియు మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి ఎల్లయ్య గత నెలలో గుండెపోటుతో మరణించగా వారి భార్య బాలమణితో పాటు వారి కుమార్తె పేరుమీద ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున పోస్టాఫీస్లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను ఆయా కుటుంబాలకు అందించడం జరిగింది.ఆపదలో ఉన్నా అంటే మరుక్షణమే స్పందించి తనకు చేతనైన సహాయం అందించే గొప్ప మానవతామూర్తి హరీష్ రావు,ఆయన స్ఫూర్తితోనే ఈరోజు హరీష్ రావు జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కుటుంబ పెద్దలను కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు.తెలంగాణ ఉద్యమ కాలం నుండి పనిచేసిన పార్టీ కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరమని వారి కుటుంబాలకు ఎల్లప్పుడు పార్టీ మొత్తం తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు.అనునిత్యం పేద ప్రజల కోసం పరితపించే హరీష్ రావు కి ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని ఆ భగవంతుని కృపతో ఆయన నిండైన ఆరోగ్యంతో మరిన్ని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలన్నారు.హరీష్ రావు కెసిఆర్ తెలంగాణ సమాజానికి అందించిన గొప్ప నాయకుడని, అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో తరించే హరీష్ రావు కెసిఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్, మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవిందర్, వైస్ చైర్మన్ పద్మబాయ్ నర్సింగ రావు, మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, బెండె మధు, కొండపాక్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జడ్పీటీసీ మల్లేశం,నాయకులు చంద్రమోహన్ రెడ్డి,రవీందర్ రావ్,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి,ఊడెం కృష్ణా రెడ్డి,ఉపేందర్ రెడ్డి, గుండా రంగారెడ్డి,మాజీ జడ్పీటీసీ రాంచంద్రం, కవిత, బాల్ రెడ్డి,మద్దిరాజిరెడ్డి, మేకల కనకయ్య,పాల రమేష్ గౌడ్,దామరకుంట కృష్ణ,ఆయా గ్రామాల సర్పంచులు తీగుళ్ల కనకయ్య,రాజు,బచ్చలి మహిపాల్, కిరణ్ చారి, లకుడారం సర్పంచ్ నర్సింలు, ర్యాగల దుర్గయ్య,అర్జున్ గౌడ్, ఆకుల దేవేందర్, అహ్మద్,శివ కుమార్, మధుసూదన్ రెడ్డి, భీమప్ప, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ అప్‌డేట్ కాకపాయే.. రైతులకు డబ్బులు రాకపాయే..!

- **-వారం దాటినా జమకాని ధాన్యం డబ్బులు**
- **-అక్బరుపేట భూంపల్లి మండలంలో రైతుల ఆందోళన**

**అక్బరుపేట భూంపల్లి, జూన్ 03, (ఆశ్వి అప్డేట్స్ )**

అధికారుల సమన్వయ లోపం, రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం వెరసి అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. ధాన్యం అన్‌లోడ్ చేసి వారం రోజులు గడుస్తున్నా.. ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాకపోవడంతో చేతికి డబ్బులందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**ట్రాక్టర్ల నిరాకరణ.. మిల్లు మార్పిడి:**

మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ (IKP) కేంద్రం నుంచి సేకరించిన ధాన్యాన్ని ఖాజీపూర్ గ్రామంలోని 'వినాయక రైస్ మిల్లు'కు తరలించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. అయితే, సదరు మిల్లు నిర్వాహకులు కేవలం లారీలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, ట్రాక్టర్లలో వచ్చిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేయడానికి నిరాకరించారు. దీంతో రోజుల తరబడి వేచి చూసి విసిగిపోయిన 25 మంది రైతులు, ఐకేపీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు ఆ ధాన్యాన్ని సమీపంలోని 'విజయ గణపతి రైస్ మిల్లు'కు తరలించి అన్‌లోడ్ చేయించారు. సాధారణంగా ధాన్యం అన్‌లోడ్ అయిన 48 గంటల లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావాల్సి ఉంది. కానీ, విజయ గణపతి రైస్ మిల్లులో ధాన్యం అన్‌లోడ్ చేసి ఏడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో పైసా కూడా జమ కాలేదు. మిల్లు మారిన నేపథ్యంలో ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయకపోవడం వల్లే ఈ ఆలస్యం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. పెట్టిన పెట్టుబడులకు, చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు, ఐకేపీ సిబ్బంది తక్షణమే స్పందించి, టెక్నికల్ సమస్యలను పరిష్కరించి తమ డబ్బులను త్వరగా ఖాతాల్లో జమ చేయాలని వీరారెడ్డిపల్లి రైతులు డిమాండ్ చేస్తున్నారు.





# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత ర్యాలీలో కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు ఉదయభాను

**అశ్వి అప్డేట్స్ :**

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీలో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ , తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీ, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ కాలినడకతో దాదాపు రెండు కిలోమీటర్ల మేర భారీ నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిబ్ గారు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదేపదే పరీక్షా పత్రాల లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, ఇటీవల నీట్ పరీక్ష వ్యవహారంలో చోటుచేసుకున్న అవకతవకల కారణంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిర్లక్ష్య వైఖరి వల్ల దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసం దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

అంతేకాకుండా CBSE పరీక్షల నిర్వహణలో చోటుచేసుకుంటున్న వరుస లోపాలు, పరిపాలనా వైఫల్యాలు కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడలేని ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల తరపున పోరాటం కొనసాగిస్తోందన్నారు.

దేశంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎవరూ అధైర్యపడవద్దని, వారి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.




# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి...

- **ఉప సర్పంచ్ భాను ప్రసాద్**

**చిన్న శంకరంపేట జూన్ 3**

**ఆశ్వి అప్డేట్స్...**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా చిన్న శంకరంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ భాను ప్రసాద్ హాజరై పలు సూచనలు సలహాలు అందజేశారు, ప్రభుత్వ బడుల్లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయించాలని ఉపాధ్యాయులను, హాజరైన గ్రామ ప్రజలను కోరారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రజలు అందరూ ప్రభుత్వ బడికి విద్యార్థులను పంపించే విధంగా సహకరించాలని తల్లిదండ్రులకు ప్రజలకు మండల విద్యాధికారి దీప్లా రాథోడ్ తెలిపారు. గత విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట నందు పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత నమోదుచేసి విద్యావిషయక అంశాల్లో ముందంజలో ఉన్నదని ప్రజలకు తెలిపారు . పాఠశాలలో స్మార్ట్ బోర్డులు, అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అధునాతనమైన సౌకర్యాలతో కూడిన లేబరేటరీ, లైబ్రరీలు ఉన్నాయని. ప్రభుత్వ బడికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు, ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాగి జావా, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు అందించడం జరుగుతుందని కాబట్టి పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయుటకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.


# జిల్లా కార్యాలయం ముందు ధర్నాలను జయప్రదం చేయండి

**ఆశ్వి ఆప్డేట్స్:**

**నారాయణపేట జూన్ 3**

నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్లో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము హాజరై కార్యక్రమం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభల పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా జూన్ 1 నుండి 8 వరకు మండల డివిజన్ జిల్లా కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలన్నారు. పచ్చిమాసియా సంక్షోభాన్ని సాకువ చూపుతూ మోడీ ప్రభుత్వం భారతీయ రైతాంగానికి, ప్రజలకు తక్కువ ఎరువులు వంట నూనెలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ తక్కువ వాడాలని పెళ్లి పేరంటాలకు బంగారం కొనుగోలు చేయవద్దని వర్క్ ఫ్రం హోమ్ చేయాలని అనేక ఇతర సలహాలను ఇచ్చింది. పెట్రో ఉత్పత్తుల ధరలను కేవలం 11 రోజుల్లో లీటర్ కు ఎన్ని రూపాయలు పెంచింది అన్నదాతలైన రైతంగంతో సహా శ్రమజీవులు అయిన ప్రతి విభాగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడు ప్రజల ముఖ్యంగా రైతాంగం భుజాలపై భారాన్ని తగ్గించాల్సింది పోయి రైతు ఉత్పత్తులకు అవసరమైనటువంటి ఎరువులు విత్తనాలు ధరలు పెంచి విపరీతమైన బారాలను మోపుతుందన్నారు. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తులపై ఉన్న అన్ని పన్నులు శిష్యులను ఎందుకు ఉపసహరించుకోవడం లేదు ఇతర దేశాలైన జర్మనీ బ్రిటన్ ఆశ్చర్య ఇటలీ ఐలాండ్ వంటి అనేక దేశాలు ఎక్కువ ఉత్పత్తులపై ధరలు తగ్గించడానికి రాయితీలు ఇస్తుంటే "విశ్వగురువు" మాత్రం ప్రజల భుజాలపై భారాల మీద భారాలు ఎందుకు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శిలు కొండ నరసింహులు, నారాయణ, ఏ రాములు, సభ్యులు చంద్రములు ఆనంద్ తాయప్ప సుభాష్ తదితరులు పాల్గొన్నారు





## తాపీ మేస్త్రి అసోసియేషన్ నూతన కార్యాలయం

**హయత్ నగర్, 3 జూన్ :**

హయత్ నగర్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న, బి. రామకృష్ణారెడ్డి, అంజనాద్రి నగర్ కాలనీ అధ్యక్షులు జే. సుధాకర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సూర వెంకటయ్య, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అదిరాల రవికుమార్, అత్తాపూర్ బి.ఎన్.ఆర్.కె.ఎస్ ఉపాధ్యక్షులు మల్ల గళ్ళ యాదన్న హాజరయ్యారు. అలాగే మునగనూరు కృష్ణ, అంబర్పేట్ అశోక్, నాగేశ్వరరావు, హుస్సేన్, సీతయ్య తదితర నాయకులు పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికుల ఐక్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. తాపీ మేస్త్రిల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. హయత్ నగర్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న, బి. రామకృష్ణారెడ్డి, అంజనాద్రి నగర్ కాలనీ అధ్యక్షులు జే. సుధాకర్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సూర వెంకటయ్య, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అదిరాల రవికుమార్, అత్తాపూర్ బి.ఎన్.ఆర్.కె.ఎస్ ఉపాధ్యక్షులు మల్ల గళ్ళ యాదన్న హాజరయ్యారు. అలాగే మునగనూరు కృష్ణ, అంబర్పేట్ అశోక్, నాగేశ్వరరావు, హుస్సేన్, సీతయ్య తదితర నాయకులు పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికుల ఐక్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. తాపీ మేస్త్రిల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.హయత్ నగర్ భవన నిర్మాణ తాపీ మేస్త్రి అసోసియేషన్ అధ్యక్షులు ఇ.కాశయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే. కొండల్, వి.కొండారెడ్డి, కోశాధికారి ఆర్. నాగిరెడ్డి, జనరల్ సెక్రటరీ కే. మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మేనేజర్లు వి. నాగేశ్వరరావు, కే.అంజయ్య, కే.అంకమ్మరావు, వెంకటేశ్వర్లు, కే.శ్రీహరి, కే.వీరయ్య, ప్రసాద్, వి.మహేందర్ రెడ్డి, శివయ్య, తిరుపతిరెడ్డి తదితర కమిటీ సభ్యులు, తాపీ మేస్త్రి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సమావేశంలో కార్మికుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఈ నెల 8న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తాపీ మేస్త్రిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.హయత్ నగర్ భవన నిర్మాణ తాపీ మేస్త్రి అసోసియేషన్ అధ్యక్షులు ఇ.కాశయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే. కొండల్, వి. కొండారెడ్డి, కోశాధికారి ఆర్. నాగిరెడ్డి, జనరల్ సెక్రటరీ కే. మాధవరెడ్డి, జాయింట్ సెక్రటరీ డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మేనేజర్లు వి. నాగేశ్వరరావు, కే.అంజయ్య, కే.అంకమ్మరావు, వెంకటేశ్వర్లు, కే.శ్రీహరి, కే.వీరయ్య, ప్రసాద్, వి.మహేందర్ రెడ్డి, శివయ్య, తిరుపతిరెడ్డి తదితర కమిటీ సభ్యులు, తాపీ మేస్త్రి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశంలో కార్మికుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఈ నెల 8న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తాపీ మేస్త్రిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**ఆశ్వి అప్డేట్:**
**నారాయణపేట జూన్ 3**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారు 4వ తేదీ గురువారం రోజు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం మరియు కాట్రేవుపల్లి మక్తల్, నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ఏరియల్ సర్వే, పనులను పరిశీలించడం కోసం రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.

మక్తల్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పోలీసులతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన పోలీసు బలగాలతో కలిపి మొత్తం 600 మంది పోలీసులను బందోబస్తు విధుల్లో నియమించినట్లు తెలిపారు.

ఈ బందోబస్తులో 01 అదనపు ఎస్పీ, 07 డీఎస్పీలు, 19 సీఐలు, 52 ఎస్సైలు, 71 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, సుమారు 400 మంది కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు, హోం గార్డులు పాల్గొంటున్నట్లు వివరించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను మొత్తం 11 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు అదనపు ఎస్పీ, డీఎస్పీ, సీఐ లను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు తెలిపారు. భద్రతా విధుల్లో ఉన్న అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, ప్రతి అంశాన్ని నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.

హెలిప్యాడ్ నుండి కాన్వాయ్ మార్గం ద్వారా మక్తల్ మండలం కాట్రేవుపల్లి శివారులోని లిఫ్ట్ స్టేజ్ 1 వరకు రోడ్ ఓపెనింగ్ పార్టీలు, ROF బృందాలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్ సిబ్బంది, రూఫ్‌టాప్ సెంట్రీలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు, పార్కింగ్ నిర్వహణ సిబ్బందిని మోహరించినట్లు ఎస్పీ తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని విధుల్లో ఉన్న సిబ్బందికి సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి తాగునీరు, భోజన వసతులు, బయటి జిల్లాల నుండి వచ్చిన పోలీసు సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి అప్రమత్తతతో నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, భద్రతా లోపాలు తలెత్తకుండా రూట్ మానిటరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, నాగేష్, ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఢిల్లీలో ఘోర అగ్ని విషాదం

- విదేశీయుల సహా 21 మంది మృతి
- మాల్వీయానగర్ హోటల్‌లో బీభత్సం
- 40 మందికి పైగా రక్షణ.. పలువురి పరిస్థితి విషమం
- హోటల్ భద్రతా ప్రమాణాలపై దర్యాప్తు
- మృతుల కుటుంబాలకు పరిహారం : మోదీ






**న్యూఢిల్లీ, జూన్ 3:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుని 21 మంది మృతి చెందారు. మా ఓల్వీయా నగర్‌లోని హౌజ్ రాణి ప్రాంతంలో ఉన్న ఫ్లోరిష్ స్టే బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఈ విషాదం సంభవించింది. ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉదయం 8.50 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగినట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక దళాలు, పోలీసులు, విపత్తు స్పందన బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అయితే అప్పటికే భవనమంతా దట్టమైన పొగతో నిండిపోవడంతో లోపల ఉన్నవారిని బయటకు తీసుకురావడం సవాలుగా మారింది. సహాయక బృందాలు 40 మందికి పైగా బాధితులను రక్షించి వివిధ ఆసుపత్రులకు తరలించాయి. మాక్స్ ఆసుపత్రికి తరలించిన 39 మందిలో 18 మంది మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో 15 మందికి



ఐసీయూలో చికిత్స అందిస్తుండగా, వారిలో ఎనిమిది మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. స్వల్ప గాయాలైన కొందరిని చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు 13 మందిని తరలించగా, వారిలో భవనం నుంచి దూకిన బాధితులతో పాటు సహాయక చర్యల్లో పాల్గొన్న ఢిల్లీ పోలీసు సిబ్బంది కూడా ఉన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం కారణంగా భవనం తీవ్రంగా దెబ్బతింది. కాలిపోయిన వస్తువులు, శిథిలాలు, పగిలిన అద్దాల ముక్కలు పరిసర ప్రాంతాల్లో చెల్లాచెదురుగా కనిపించాయి. సహాయక చర్యలకు ఆటంకం కలగకుండా అధికారులు ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అగ్నిమాపక శాఖ అధికారి ఏకే మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన భవనంలో బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఐదు అంతస్తులు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెస్టారెంట్ ఉండగా, మిగిలిన భాగాన్ని హోటల్‌గా వినియోగిస్తున్నారు. వైద్య చికిత్సల కోసం భారతదేశానికి వచ్చే విదేశీయులు ఎక్కువగా ఈ హోటల్‌లో బస చేస్తుండటంతో మృతుల్లో విదేశీయుల సంఖ్య అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతులు ప్రధానంగా మధ్య ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందినవారని వెల్లడించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, మంటలు వ్యాపించడంతో కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు అద్దాలు పగులగొట్టి భవనం పై అంతస్తుల నుంచి కిందకు దూకారు. ఒక వ్యక్తి కిందపడటంతో కాలు విరిగినట్లు కనిపించిందని వారు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకునేలోపు స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కిందకు దూకిన వారికి గాయాలు తక్కువగా తగలేందుకు కొందరు నేలపై పరుపులు పరిచారు. మరికొందరు బాధితులకు అత్యవసర ప్రథమ చికిత్స అందించేందుకు ప్రయత్నించారు. ప్రస్తుతం సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. హోటల్‌కు ఒకే ఒక్క ప్రవేశ, నిష్క్రమణ మార్గం ఉండటంతో పాటు అగ్నిమాపక శాఖ నుంచి అవసరమైన అనుమతులు, ఎన్‌ఓసీ ఉన్నాయా లేదా అనే అంశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు.

# గిరిజనాభివృద్ధికి రాష్ట్రపతి పిలుపు

### జాతీయ సదస్సుకు ప్రారంభం
### గిరిజన సంక్షేమంపై దృష్టి
### వికసిత భారత్ లక్ష్య సాధన




**న్యూఢిల్లీ, జూన్ 3 :** గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహించిన జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు, సమీకృత గిరిజనాభివృద్ధి ప్రాజెక్టుల బలోపేతంపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం న్యూఢిల్లీలో జరిగింది. గిరిజనుల సామాజిక, ఆర్థిక పురోగతికి సంబంధించి పలు కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి బెంగళూరులోని భారత విజ్ఞాన సంస్థలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని, ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డెబ్బై ఐదు అంతరిక్ష ప్రయోగశాలలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక విద్యను గిరిజన విద్యార్థులకు చేరువ చేయడంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భారతదేశం రెండు వేల నలభై ఏడవ సంవత్సరానికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్రపతి అన్నారు. ఈ లక్ష్య సాధనలో గిరిజన సమాజాల సమగ్ర అభివృద్ధి అత్యంత కీలక భాగమని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధిలో గిరిజనుల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. అయితే ఆ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన ప్రజలకు సూచించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్రపతి సూచించారు. యువత ఆధునిక విద్యను అభ్యసించి కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థులు విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వివరించారు. సమగ్ర అభివృద్ధి ద్వారానే గిరిజన సమాజాలు మరింత బలోపేతం అవుతాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. గిరిజనుల సాధికారత, విద్యా ప్రగతి, ఆర్థిక స్వావలంబన ద్వారా వికసిత భారత్ నిర్మాణంలో వారు కీలక భాగస్వాములుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

- ఉపముఖ్యమంత్రిగా జి. పరమేశ్వర్
- మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం
- సిద్ధరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు
- కార్యక్రమానికి హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్ , రేవంత్ రెడ్డి



**బెంగళూరు, జూన్ 3:** కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు. జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి. పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఘర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మీ హెబ్బాల్కర్ ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు

### సుప్రీకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం అవసరమైనా.. వాటిపై డబ్బులు పందేలు కాస్తే అది 'జూదం' కిందకే వస్తుందని పేర్కొంది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది.

# జీడిపప్పు పనీర్ మసాలా కర్రీ
# ఇలా వండారంటే అదిరిపోతుంది..!





లంచ్, డిన్నర్లలో రుచికరమైన కర్రీ తినాలనుకుంటే జీడిపప్పు పనీర్ మసాలా కర్రీ ప్రయత్నించండి. ఇది అన్నంతోనే కాదు రోటీతో తిన్నా కూడా చాలా టేస్టీగా ఉంటుంది. చపాతీతో తింటే ఇది ఇంకా అద్భుతంగా ఉంటుంది. దీని రెసిపీ ఎలాగో తెలుసుకోండి. జీడిపప్పు పనీర్ మసాలా కర్రీ పనీర్ తో చేసే వంటకాలు ఎన్నో ఉన్నాయి. మటర్ పనీర్, షాహి పనీర్, కడై పనీర్ వంటి కూరలు ఎన్నో దీనితో వండవచ్చు. ఓసారి కాజు పనీర్ మసాలా కర్రీ ప్రయత్నించండి. ఇది చాలా రుచిగా ఉంటుంది. అతిథులు వచ్చినప్పుడు దీన్ని వడ్డిస్తే ప్రశంసలు దక్కడం ఖాయం. చెఫ్ పంకజ్ భదోరియా చెప్పిన రెసిపీ ఇక్కడ ఇచ్చాము. కాజు పనీర్ మసాలా కర్రీ ఎలా చేయాలో తెలుసుకోండి.

## కావాల్సినవి

పనీర్ 400 గ్రాములు
జీడిపప్పులు 20
పెద్ద ఉల్లిపాయలు రెండు
పెద్ద టమోటాలు నాలుగు
అల్లం పెద్ద ముక్క
వెల్లుల్లి రెబ్బలు పది రెబ్బలు
పచ్చిమిర్చి నాలుగు
దాల్చినచెక్క చిన్న ముక్క
పెద్ద యాలకులు రెండు
క్రీమ్ అరకప్పు
కసూరి మేథీ రెండు స్పూన్లు
నల్ల మిరియాల పొడి అర స్పూను
గరం మసాలా పొడి అర స్పూను
ఉప్పు రుచికి సరిపడా
నూనె రెండు స్పూన్లు
కొత్తిమీర తరుగు రెండు స్పూన్లు

## తయారీ విధానం

జీడిపప్పును ముందుగానే నీటిలో వేసి అరగంట పాటూ నానబెట్టుకోవాలి. అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి మిక్సీ జార్లో వేసి మెత్తగా రుబ్బుకుని పక్కన పెట్టుకోవాలి. అలాగే టమోటా ముక్కలను మిక్సీ జార్లో వేసి ప్యూరీలాగా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. మరో పక్కన మిక్సీలో యాలకులు, దాల్చిన చెక్క కూడా పొడి చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేసి వేడి చేయాలి. ఇప్పుడు అందులో పనీర్ ముక్కలను నూనెలో వేసి వేయించాలి. అవి లేత బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి.వేయించిన పనీర్ ముక్కలను తీసి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు అదే నూనెలో నానబెట్టిన జీడిపప్పులను కూడా వేసి వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అదే కళాయిలో మరో రెండు స్పూన్ల నూనె వేసి వేడి చేయండి. ఉల్లిపాయల తరుగు వేసి రంగు మారేవరకు వేయించాలి. ఇప్పుడు రుబ్బిన అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి మిశ్రమాన్నివేసి వేయించాలి. అందులో యాలకులు, దాల్చిన చెక్క పొడిని కూడా వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత టమోటాల ప్యూరీ వేసి బాగా కలపాలి. పైకి నూనె తేలే వరకు ఉడికించాలి. తర్వాత జీడిపప్పులు కూడా వేసి కలుపుకోవాలి. అందులో అరకప్పు నీళ్లు పోసి బాగా కలపాలి. పనీర్ ముక్కలు, క్రీమ్, ఉప్పు వేసి బాగా కలపాలి. ఇప్పుడు తక్కువ మంట మీద 4 నుంచి 5 నిమిషాలు ఉడికించాలి. గరం మసాలా, మిరియాల పొడి వేసి బాగా కలుపుకోవాలి. అందులో కసూరి మేథి వేసి బాగా కలుపుకోవాలి. పైన కొత్తిమీర తరుగును చల్లుకోవాలి. అంతే టేస్టీ కాజు పనీర్ మసాలా కర్రీ సిద్ధమైనట్టే. కాజు పనీర్ మసాలా కర్రీని అన్నంలో, చపాతీతో అదిరిపోతుంది. ఈ కర్రీ కొంచెం తిన్నా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు చపాతీతో దీన్ని తింటే మంచిది.



# వీర్య కణాల సంఖ్య పెంచే
# ఆహారాలేంటో తెలుసా?

మానవ పుట్టుకకు వీర్య కణాలే కారణం. వీర్య కణాలు స్త్రీ అండంతో కలిస్తే బిడ్డ జన్మిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వంధత్వం పెరుగుతోంది. సంతాన సాఫల్యం దెబ్బతింటోంది. దీంతో చాలా మంది సంతాన లేమి సమస్యతో బాధపడుతున్నారు. గర్భధారణలో సమస్యలు తలెత్తుతున్నాయి. దంపతుల్లో సంతాన భాగ్యం కలగాలంటే వీర్య కణాలు సమర్థవంతంగా ఉండాలి. లేకపోతే సంతానం కలగడం సాధ్యం కాదు. ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీర్య కణాల సంఖ్య తగ్గిపోవడానికి ప్రధాన కారణాల్లో మద్యం, పొగ తాగే అలవాటు ప్రతిబంధకంగా మారుతుంది. పొగాకు ఉత్పత్తుల్లో సుమారు 2 వేల రకాల రసాయనాలు ఉండటం వల్ల ధూమపానం సంతాన సాఫల్యత మీద పెనుప్రభావం చూపుతుంది. పురుషుల్లో ధూమపానం, మద్యపానం పలు సమస్యలను తెచ్చిపెడుతుంది. సంతాన భాగ్యం కావాలనుకునే వారు వీటికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం.

వీర్య కణాల సంఖ్య తగ్గడానికి మరో కారణం ఊబకాయం. వీర్య కణాల నాణ్యతను ఊబకాయం దెబ్బతీస్తుంది. ప్రస్తుత కాలంలో ఊబకాయం సమస్యలను తెస్తుంది. ఈస్ట్రోజన్, టెస్టోస్టిరాన్, హార్మోన్ల నిష్పత్తి మీద ప్రభావం కలిగిస్తుంది. అధిక బరువు సంతాన సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. వీర్య కణాల నాణ్యత పడిపోవడానికి ఊబకాయం మరో ప్రతిబంధకంగా ఉంటుంది. నిద్రలేమి కూడా వీర్య కణాల సంఖ్య తగ్గేందుకు కారణం అవుతుంది. రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోవడం వల్ల మన వీర్య కణాల సంఖ్య పెరుగుతాయి. వీర్య కణాల చలనశీలత, నాణ్యత పెరగడానికి నిద్ర ఉపయోగకరంగా ఉంటుంది. మంచి నిద్ర పోవడం వల్ల వీర్యకణాల సంఖ్య పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. సంతాన సాఫల్యతను ప్రభావితం చేసే అంశాల్లో నిద్ర కూడా ఒకటి.వీర్య కణాల సంఖ్యను పెంచే వాటిలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ధాన్యాలు ముఖ్యమైనవి. రోజు వీటిని తినడం వల్ల వీర్య కణాల సంఖ్య పెరిగేందుకు దోహదం అవుతుంది. ఫాస్ట్ ఫుడ్, వేపుళ్లు తగ్గించుకోవాలి. చక్కెర అధికంగా ఉండే పానీయాలు తాగొద్దు. వాటి వల్ల కూడా నష్టమే కలుగుతుంది. ఇలాంటి ఆహారాలు తీసుకోవడం మానేయాలి.



# రోజంతా ఏసీలో ఉంటే
# ఇన్ని నష్టాలా..?

రోజురోజుకు పర్యావరణం దెబ్బతింటోంది. దీని వల్ల వేడి అధికం అవుతోంది. ఈ వేడి నుంచి తమను కాపాడుకోవడానికి ఎక్కువ మంది వాడే పరికరం ఏసీ. ఆఫీసుల్లో, కాలేజీల్లో కూడా ఏసీ తప్పకుండా ఉంటుంది. దానికి బాగా అలవాటు పడటంతో ఇంట్లో కూడా ఏసీలు పెట్టించుకోవడానికి అంతా ఇష్టత చూపుతున్నారు. ఇలా చేయడం వల్ల చాలా మంది రోజంతా ఏసీలోనే గడిపేస్తున్నారు. అయితే, మీరు ఏసీలో ఎక్కువ సమయం గడిపితే అది మీ ఆరోగ్యానికి, శరీరానికి చాలా హాని కలిగిస్తుంది. గదిలో AC చల్లని గాలిని అందించడం ద్వారా వేడిని తగ్గించడానికి పనిచేస్తుంది. కానీ, అది శరీరం, ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. మీరు ఎక్కువసేపు ఏసీలో ఉండటం వల్ల మీ శరీరానికి ఎలాంటి హాని జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..



**చర్మం పొడిబారడం**
ఏసీ తేమను తగ్గిస్తుంది, దీని వలన చర్మం, కళ్ళు పొడిగా మారుతాయి. ఇలా జరిగితే, చర్మం బాగా దెబ్బతింటుంది.

**కీళ్ళు, కండరాలలో దృఢత్వం**
ఏసీ చలిలో ఎక్కువసేపు ఉండటం వల్ల ఆర్థరైటిస్ తీవ్రమవుతుంది లేదా కీళ్ళు, కండరాలలో దృఢత్వం ఏర్పడుతుంది.

**నిర్జలీకరణం**
ఏసీ చల్లని గాలి కారణంగా శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల దాని వాడకాన్ని తగ్గించాలి.

**వెంటిలేషన్ లేకపోవడం**
మూసివేసిన ఏసీ గదులలో నివసించడం వల్ల స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ తీసుకోవడం పరిమితం అవుతుంది. దీనివల్ల ఊపిరాడకపోవడం, అలసట కలుగుతుంది.

**శ్వాస సమస్యలు**
ఎక్కువసేపు ఏసీలో ఉండటం వల్ల దుమ్ము, ఫంగస్ లేదా ఏసీ ఫిల్టర్ల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల అలెర్జీలు లేదా ఆస్తమా వస్తుంది.

**రోగనిరోధక శక్తి బలహీనం**
మనం అకస్మాత్తుగా ఏసీ గాలి నుండి బయటి వేడిలోకి వచ్చినప్పుడు ఉష్ణోగ్రతలో మార్పు వస్తుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. దీని ఫలితంగా జలుబు లేదా ఫ్లూ వస్తుంది.

**థర్మల్ షాక్**
చల్లని ఏసీ, బయటి ఉష్ణోగ్రతల మధ్య వేగంగా కదలడం వల్ల శరీరానికి ఒత్తిడి లేదా థర్మల్ షాక్ కలుగుతుంది.

**బద్ధకం-అలసట**
నిరంతరం ఏసీ లోని చల్లని గాలికి గురికావడం వల్ల మీ శరీరం సోమరితనంగా ఉంటుంది. చురుగ్గా ఉండలేరు. ఇది శరీర శక్తిని ప్రభావితం చేస్తుంది.

**తలనొప్పి, సైనస్**
ఏసీ నుండి వచ్చే చల్లని, పొడి గాలి సైనస్ రద్దీని కలిగిస్తుంది. టెన్షన్ తలనొప్పి లేదా మైగ్రేన్‌లకు దారితీస్తుంది.

**కళ్ళలో మండుతున్న అనుభూతి**
ముఖ్యంగా కాంటాక్ట్ లెన్సులు ధరించే వారికి లేదా ఎక్కువసేపు స్క్రీన్లు ఉపయోగించేవారికి ఏసీ గాలి మీ కళ్ళను పొడిబారిస్తుంది.








## ఓ ఊరి రాతనే మార్చిన అన్నదమ్ముల గొడవ

'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాతో నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు దర్శకుడు వేణు ఊడుగుల. ఇప్పుడాయన నిర్మాణంలో మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. మధుకర్ రెడ్డి కోమి రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా నిర్మించనున్నారు. సంధ్య భాను చల్లా మరో నిర్మాత. ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల మంగళవారం ప్రకటించారు. ''ఇది వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న సినిమా. ఇద్దరు అన్నదమ్ముల గొడవ తెలంగాణలోని జమ్మికుంట అనే ఊరి రాతనే ఎలా మార్చింది? వారిలో ఎవరు గెల్చినా ఊరు మాత్రం ఎందుకు ఓడిపోయింది? రామాయణంలో రామలక్ష్మణుల్లా కలిసి ఉండాల్సిన అన్నదమ్ములు మహాభారతంలో సోదరుల్లా గొడ్డళ్లు ఎందుకు పట్టుకున్నారు? అన్నదే ఈ చిత్ర ఇతివృత్తం'' అని తెలియజేశారు. ప్రస్తుతం ఈ సినిమా కోసం నటీనటుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

## వెంకీ కోసం మరో స్క్రిప్ట్!

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం 47'ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్‌తో కలిసి చేయనున్న మల్టీస్టారర్ సినిమాకి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇది జులై లేదా ఆగస్టులో పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇవింకా పూర్తి కాకముందే తన తదుపరి చిత్రానికి సంబంధించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. వెంకీ కోసం 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ ఓ కథని సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనిపై నిర్మాత సురేశ్‌బాబుతో ఓ దశ చర్చలు జరిగినట్లు సమాచారం. పూర్తి స్క్రిప్ట్ సిద్ధమయ్యాక వెంకటేశ్‌కి వినిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాతే దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. ఇక ప్రస్తుతం చిరంజీవితో వశిష్ఠ తెరకెక్కించిన 'విశ్వంభర' నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఇది ఈ ఏడాదే తెరపైకి వచ్చే అవకాశముంది.



## నా భవిష్యత్తు పాడు కాకుండా అది నాకు ఎంతగానో సహాయపడింది


బాలీవుడ్ యంగ్ హీరోయిన్ రియా చక్రవర్తి సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం తర్వాత జీవితంలో ఎన్నో కష్టాలను, అవమానాలను ఎదుర్కొంది. ఆ సమయంలో సోషల్ మీడియాలో ఆమెపై తీవ్రస్థాయిలో ట్రోలింగ్, విమర్శలు వచ్చాయి. అంతటి బాధను అనుభవించినప్పటికీ, ఆమె జీవితంపై నమ్మకాన్ని కోల్పోలేదు. మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరిస్తోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో, గత కొన్ని సంవత్సరాలుగా ఆ బాధాకరమైన గతం నుండి బయటపడి తన జీవితాన్ని ఎలా చక్కదిద్దుకుందో రియా పంచుకుంది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసు తన వ్యక్తిత్వాన్ని పూర్తిగా ఎలా మార్చేసిందో వివరించింది. "ఆ సంఘటన తర్వాత నేను చాలా మారిపోయాను. ఇప్పుడు నాకు లోకజ్ఞానం బాగా తెలిసింది. నా స్నేహితులు నన్ను చూసి.. 33 ఏళ్ల బాడీలో ఉన్న 80 ఏళ్ల ముసలావిడ అని జోకులు వేస్తుంటారు.

ఎందుకంటే నేను జీవితంలో చాలా చూశాను. మనం అనుభవించిన చేదు జ్ఞాపకాలను అంత తేలికగా మర్చిపోలేం, అవి మనల్ని పూర్తిగా మార్చేస్తాయి" అని ఆమె అన్నారు. ఆ బాధల నుండి ఎలా కోలుకుందో చెబుతూ.. "నేను గత నాలుగేళ్లుగా థెరపీ తీసుకుంటున్నాను. నేను ఎలాంటి వ్యక్తినో తెలుసుకోవడానికి, నా పాత బాధలు నా భవిష్యత్తును పాడు చేయకుండా చూసుకోవడానికి ఈ థెరపీ నాకు ఎంతగానో సహాయపడింది. నేను ఇంకా మంచిగా ఉండాలనే అనుకుంటున్నాను. ప్రేమపై నాకు ఇంకా నమ్మకం ఉంది. నేను అందరిలాగే చాలా నార్మల్‌గా బతకాలని అనుకుంటున్నాను. ఈ ప్రపంచంలో కేవలం నాకే కష్టాలు వచ్చాయని నేను అనుకోవడం లేదు. నేను కూడా మిగతా 30 ఏళ్ల అమ్మాయిల్లాగే ప్రశాంతంగా జీవిస్తూ, డబ్బు సంపాదిస్తూ, లైఫ్‌లో ఏదైనా సాధించాలని అనుకుంటున్నాను" అంటూ రియా చక్రవర్తి ఎమోషనల్ అయింది.



## 'పెద్ది' టికెట్ల రేట్ల పెంపునకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్.. వారికి థాంక్యూ చెబుతూ రామ్ చరణ్ ట్వీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కిన 'పెద్ది' చిత్రం జూన్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతున్నది. ఇప్పటికే ఈ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చెయ్యగా.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో సాధారణ టికెట్ ధరపై అదనంగా రూ. 100, మల్టీ ప్లెక్స్ థియేటర్లలో ప్రతి టికెట్ ధరపై అదనంగా రూ. 125 పెంచుకోవచ్చునని అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఈ సినిమాకు సంబంధించి జూన్ 3న రాత్రి ప్రదర్శించే ప్రత్యేక ప్రీమియర్ షోల టికెట్ ధరను రూ. 600 వరకు పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక టికెట్ ధరల పెంపు సినిమా విడుదలైన రోజు నుంచి గరిష్ఠంగా 10 రోజుల వరకు వర్తిస్తుందని జీవోలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం టికెట్ల రెట్లు పెంపునకు అనుమతి ఇవ్వడంతో 'పెద్ది' టీమ్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా.. 'తెలుగు సినిమా శ్రేయస్సు కోసం మీ మద్దతు అండ్ నిరంతర ప్రోత్సాహాన్ని అందించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, గౌరవ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమట రెడ్డి KVR గారు అండ్ తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.



## రణ్‌వీర్‌పై 'నిషేధం' ఎత్తివేత.. 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ' అధికారిక ప్రకటన

కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన రణ్‌వీర్ సింగ్ 'డాన్ 3' అంశం ఓ కొలిక్కి రానుంది. ఆయనపై (Ranveer Singh) విధించిన నాన్ కోఆపరేషన్ ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' బుధవారం వెల్లడించింది. ఈ మేరకు సంస్థ (FWICE) అధ్యక్షుడు బీఎన్ తివారీ ఓ ప్రకటనను విడుదల చేశారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రణ్‌వీర్ 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ'కి లీగల్ నోటీసులు పంపిన అనంతరం ప్రెస్‌మీట్ నిర్వహించిన సంస్థ నిషేధాన్ని తొలగిస్తున్నట్లు తెలిపింది.

ఎఫ్‌డబ్ల్యూఐసీఈ (FWICE) చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్‌మేకర్ అశోక్ పండిట్ ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని రణ్‌వీర్ కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై చిత్రబృందంతో చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని తాము రణ్‌వీర్‌కు విజ్ఞప్తి చేసినట్లు అశోక్ చెప్పారు. ఇండస్ట్రీలో ఎవరిపైనా నిషేధం విధించే హక్కు తమకు లేదని స్పష్టం చేశారు. దీనిపై రణ్‌వీర్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.



## రజనీ 173... పనులు చకచకా

కథానాయకుడు రజనీకాంత్ ఇప్పటికే 'జైలర్ 2'ని ముగించారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరులో తెరపైకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక మరోవైపు రజనీ 173వ సినిమా పూర్వ నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. దీన్ని కమల్‌హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంర్నేషనల్‌పై నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఆయన ఇటీవలే పూర్తి స్క్రిప్ట్‌ని రజనీకి వినిపించగా.. సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈక్రమంలోనే ప్రస్తుతం ఈ సినిమా కోసం చెన్నైలోని పూనమల్లి ప్రాంతంలో ఓ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ పనులు పూర్తి కాగానే చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశముంది.



## విజయ్ ఆంటోని వంద దేవళ్ళు రిలీజ్ డేట్ ఫిక్స్..

'బిచ్చగాడు' సినిమా ఎలాంటి సక్సెస్ అందుకుందో అందరికి తెలిసిందే. విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కలయికలో వచ్చిన ఈ మూవీ సూపర్ డూపర్ హిట్ టాక్ తెచ్చుకున్ని ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. ఇప్పుడు ఇదే కాంబో 'వంద దేవుళ్ళు' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. విజయ్ ఆంటోని హీరోగా, డైరెక్టర్ శశి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో స్వాసిక అజయ్, కావ్య, శక్తి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామాజనేయులు జవ్వాని నిర్మతగా వ్యవహరిస్తున్నాడు. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన టీజర్, ఫస్ట్ సింగిల్‌తో పాటు సాంగ్స్ కూడా చాట్ బాస్టర్ హిట్ అందుకున్నాయి. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు సినిమా తెలుగుతో పాటు తమిళంలో జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటిస్తూ ఓ సరికొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ ఆంటోని, స్వాసిక అజయ్ సైకిల్ మీద వెళ్తు కనిపించి ఆకట్టుకుంటున్నారు.




## రొమాంటిక్ థ్రిల్లర్‌తో రాబోతున్న కీర్తి సురేష్..

టాలీవుడ్ యంగ్ హీరోయిన్, నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ గత ఏడాది 'రివాల్వర్ రీటా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చేస్తుండగా.. రాజ్‌కుమార్ రావు సరసన 'రఫ్తార్' చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనురాగ్ ఠాకూర్, రోహన్ వర్మ, తాన్యా మణిక్తాలా, రజత్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఇది దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 16, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

మరోవైపు.. ప్రవీణ్ ఎస్ విజయ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సత్యవాన్ సావిత్రి' అనే కోర్టు రూమ్ లీగల్ డ్రామా ప్రాజెక్ట్‌ను కూడా కీర్తి ఇటీవల ప్రకటించింది. మలయాళంలో ఆంటోనీ వర్గీస్ పెపేతో కలిసి 'తోట్టం' అనే చిత్రంలోనూ ఆమె నటిస్తోంది. ఇవే కాకుండా, టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కలిసి చేయబోయే మల్టీస్టారర్ చిత్రంలో కూడా కీర్తి సురేష్ ఒక హీరోయిన్‌గా నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలు ఇంకా విడుదల కాకముందే.. కీర్తి సురేష్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ కొత్త మూవీ ఒక వినూత్నమైన రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో రాబోతున్నట్లు సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, కీర్తి సురేష్ లైనప్ చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.



PRINTED AT SMILYS ONLINE #6-7-48, SHOPPING COMPLEX, VANSTHALIPURAM,RANGA REDDY, TELANGANA - 500070,
PUBLISHER, EDITOR SHOBHA RANI KASOJU PRGI NO : TGMUL/26/A2874, PHONE NO: 7207282727,7207292727
editor@aashwi.in www.aashwi.net, www.aashwi.in